# <u>జపాన్ చక్రవర్తి మరియు చక్రవర్తిని భారత్ అధికార పర్యటన</u>

నవంబర్ 21, 2013

భారత రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జి ఆహ్వానం పై, ఘనత వహించిన జపాన్ సామ్రాజ్య చక్రవర్తి అకిహితో మరియు చక్రవర్తిని మిచికో భారత్ లో నవంబర్ 30 నుండి డిసెంబర్ 5, 2013 వరకు అధికారిక పర్యటన చేయనున్నారు. వారు ఢిల్లీ మరియు చెన్నై సందర్శిస్తారు. భారత గణతంత్ర రాజ్యమును జపాన్ చక్రవర్తి మరియు చక్రవర్తిని సందర్శించటము ఇది తొలిసారి. ఈ పర్యటన భారత్-జపాన్ ల వ్యూహాత్మక మరియు ప్రాపంచిక భాగస్వామ్యమును అనూహ్యముగా పెంచి బలపరచగలదు.